

శేఖర్ కార్టూన్‌కు ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఉగాది పండుగల సందర్భంగా ఎన్‌సిసిఎఫ్ విశాఖ సంస్థ, హాస్యానందం సౌజన్యంతో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్టూన్ల పోటీలో నగరానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్ కార్టూన్ అత్యుత్తమంగా ఎంపికైంది. ఆదివారం సాయంత్రం విజయవాడలోని కెబిఎన్ కళాశాల ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో నగదు బహుమతితో శేఖర్‌ను సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కార్టూనిస్ట్ శేఖర్‌ను పలువురు అభినందించారు.

వైద్య మిత్రల మెడపై కత్తి

- బీమా కంపెనీలకు ఆరోగ్యశ్రీ అప్పగించే కుట్ర
- ఆరోగ్య మిత్రల సర్వీసుకు ఎసరు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వైద్య మిత్రల మెడపై కూటమి ప్రభుత్వం కత్తి పెట్టింది. ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా పరిధిలోకి తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. తాజా విధానంతో సర్వీసుకు ఎసరు పెట్టేలా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆప్కాస్‌ను రద్దు చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఏప్రిల్ నుంచి కొత్త విధానం అమలులోకి రానుందని ప్రచారం జోరందుకుంది. దీంతో వైద్య మిత్రలతో ఆందోళన నెలకొంది. జిల్లాలో ఈ పథకం ద్వారా 90 ఆస్పత్రులలో రోగులకు సేవలందిస్తున్నాయి. వాటిలో ప్రభుత్వ ఆస్పత్రులు 36 కాగా, ప్రైవేట్ ఆస్పత్రులు 39, ఇహెచ్‌ఎస్ 15 ఆస్పత్రులు ఉన్నాయి. జిల్లా కో ఆర్డినేటర్ మినహా సుమారు 60 మంది వివిధ దశలలో సేవలందిస్తున్నారు. వీరిలో 60 శాతం మంది 15 ఏళ్లకు పైగా సేవలు అందిస్తున్నారు. వైద్య సేవలను బీమా కంపెనీల చేతిలో పెడితే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని సర్వీసు నష్టపోతామని వైద్య మిత్రలు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ విభాగంలో పని చేసిన ఉద్యోగులను ఆప్కాస్ (ఏపి కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్) కిందకు చేర్చారు. వారికి సిఎఫ్ఎంఎస్ ఐడి ద్వారా ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాలు ఇస్తారు. ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కూడా కల్పించారు. సిఎఫ్ఎంఎస్ వేతనం తీసుకోవడంతో తమ ఉద్యోగాలకు భద్రత ఉంటుందన్న ఆశతో ఇన్నాళ్లుగా ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవను ప్రైవేటు బీమా కంపెనీలకు అప్పగించే కుట్ర జరుగుతుండటంతో ఉద్యోగ భద్రతపై వైద్య మిత్రలు ఆందోళనకు గురవుతున్నారు. రోగులు ఆసుపత్రికి వచ్చిన నుంచి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకునే వరకూ వైద్య మిత్రలు పర్యవేక్షిస్తుంటారు. పేద రోగులకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ సేవలు అందిస్తుంటారు. వీరితో పాటు ఉద్యోగులు, జర్నలిస్టుల హెల్త్ కార్డులు, ఆరోగ్య రక్ష స్కీమ్‌కు సంబంధించిన వివరాలు తెలియజేస్తుంటారు. ఇలా అన్ని విభాగాల్లో 15 ఏళ్లకు పైగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు వయసు కూడా చాలా మందికి 50 ఏళ్ల దాటింది. ఆరోగ్యశ్రీ ప్రైవేటు చేతుల్లోకి వెళితే ఎవరిని ఉంచుతారో ఎవరిని తొలగిస్తారోననే ఆందోళన వ్యక్తమవుతోంది. తమను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఫీల్డ్ సిబ్బందికి అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాలకు వెయిటేజ్ ఇవ్వాలని, చనిపోయిన సిబ్బందికి రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గ్రాట్యుటీ రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.



దశలవారీగా ఆందోళనలు

జిఒ నెం.28 రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దశలవారీ ఆందోళనలు చేపడుతున్నాం. ఈ నెల 10, 17, 24 తేదీలలో సేవలు నిలిపివేసి జిల్లా కో ఆర్డినేటర్ కార్యాలయం ఎదుట శాంతి యుతంగా నిరసన చేపట్టనున్నాం. అనేక ఒడిదుడుకుల మధ్య ఏళ్ల తరబడి పని చేస్తున్నాం. ఆరోగ్య శ్రీ పథకాన్ని బీమా కంపెనీలలో చేరుస్తారని చెబుతున్నారు. ప్రభుత్వం వైద్య మిత్రలకు న్యాయం చేయాలి. జీత భత్యాలు పెంచాలి. జిఒ నెం.28ను రద్దు చేయాలి. కాంట్రాక్టులోకి తీసుకోవాలి.

- ఎం.శాంతి, ఏపి వైద్య మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.

నీటి ఎద్దడి నివారణకు సేద్యపు కుంటలు

ప్రజాశక్తి-రాజానగరం

ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టి తాగు సాగు నీటి ఎద్దడి నివారణ కోసం చేపట్టిన సేద్యపు కుంటలు రైతులకు ఉపయోగపడతాయని రాష్ట్ర సినిమాటోగ్రాఫీ సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. లోతిపోతున్న భూగర్భజలాలు పెరుగుతాయని తెలిపారు. మండలంలోని తోకాడలో సేద్యపు నీటి కుంటను మంత్రి దుర్గేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో నీటిని నిల్వ చేసుకుని పొలాలకు అందించడానికి నీటి కుంటలు అవసరం అన్నారు. ఉపాధి హామీ పథకంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సేద్యపు నీటి కుంటల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. పొలాల్లో విస్తృతిలో నీటి కుంటలను ఏర్పాటు చేయాలంటే ఫాండ్ కు ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి మెటీరియల్ లేబర్ చార్జీలు ఉపాధి హామీ ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు స్థలాల్లో ప్రజల ఇష్టం ప్రకారం ఖాళీగా ఉన్న స్థలాలను ఎంపిక చేసి అక్కడ చెరువులు ఏర్పాటు చేసి నీటిని నిల్వ చేసుకోవచ్చు అన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామంలో ఉపాధి హామీలో రైతుకు వారి పొలంలో రూ.44 వేలు విలువ గల ఫామ్ ఫాండ్స్‌ను అందిస్తున్నామన్నారు. పండ్ల తోటల పెంపకం రైతులకు ఫామ్ ఫాండ్స్‌తో మూడేళ్ల మెయింటెనెన్స్, వాటర్ సప్లై ఖర్చులు పండ్ల మొక్కలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ, గ్రామ సర్పంచ్ వేగిశెట్టి వీరవెంకట చక్రధరరావు (పోతురాజు), ఎన్‌ఆర్‌జిఎస్ పీడీ మహేశ్వరరావు, తహశీల్దార్ జివివిఎల్.దేవి, ఎంపిడిఒ జె.ఏసుబాబు, కార్యదర్శి కె.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేద్యపు కుంటలను ప్రారంభిస్తున్న మంత్రి

నిరసన తెలుపుతున్న కెవిపిఎస్ నాయకులు

చలివేంద్రం ప్రారంభించిన మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి - నిడదవోలు

వేసవిలో నిడదవోలులో పట్టణంలోని 28 వార్డుల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా మంచినీరు సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో మంత్రి కందుల దుర్గేష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ తగిలే అవకాశం ఉండంతో ప్రజలంతా అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని సూచించారు. ఏవైనా పనులు ఉంటే ఉదయం, సాయంత్రం వేళల్లో చేసుకోవాలన్నారు. ఇంట్లోనే ఉండేందుకు ప్రయత్నించాలని, తప్పనిసరైతే చేతిలో వాటర్ బాటిల్, గొడుగు, టోపీలు, కాటన్ దుస్తులు ధరించి బయటికి రావాలని సూచించారు. ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆస్పత్రుల్లో ఎలక్ట్రోల్ వాటర్, ఒఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై వైద్యశాఖాధికారులతో చర్చించానన్నారు. డీహైడ్రేషన్ కాకుండా ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండాలని సూచించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ పలువురికి మజ్జిగ, మంచినీళ్లను పంపిణీ చేశారు. ఎక్కడెక్కడ మంచినీటి సదుపాయం లేదో గుర్తించి ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నిత్యం మంచి నీటి సౌకర్యం కల్పించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసైనా సరే ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

అంబేద్కర్ విగ్రహానికి అవమానంపై నిరసన

ప్రజాశక్తి - నిడదవోలు

దూబచర్లలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన దారుణ సంఘటనపై కెవిపిఎస్ ఆధ్వర్యాన శనివారం ఆందోళన చేపట్టారు. నిడదవోలు ఇందిరానగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన ఈ నిరసనలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడారు. ఇలాంటి విద్వేష చర్యలకు పాల్పడేవారిని సాంఘిక బహిష్కరణ చెయ్యాలని, ప్రత్యేక చట్టం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యలగాడ రాజ్‌పాల్, రవ్వా సురేష్, అడ్డాల నాని, వై.చంటి, వి.వర్మ, కె.శ్రీను, ఎ.రాజు, వై.కిరణ్, వై.శ్రీను, బసవ రాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని సందర్శించిన జడ్జి

ప్రజాశక్తి-కడియం

మద్రాస్ హైకోర్ట్ జడ్జి వి.శ్రీశివజ్ఞానం కడియపులంక శ్రీ సత్యదేవా నర్సరీని శనివారం సందర్శించారు. నర్సరీ అధినేత పుల్లా ఆంజనేయులు జడ్జికి స్వాగతం పలికారు. కడియం తహశీల్దారు సునీల్ కుమార్ జడ్జిని కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీ అంతా కలియతిరిగి వివిధ రకాల పండ్లు, పువ్వులు, ఆర్నమెంటల్ మొక్కల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ఫౌండేషన్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (ఎన్‌జిఒ) రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో మహిళా సాధికారిత, నర్సరీ డెవలప్‌మెంట్ అండ్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ నిమిత్తం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి 70 మందితో కూడిన బృందం శనివారం శ్రీ సత్యదేవా నర్సరీని సందర్శించారు.

మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు పురపాలక సంఘం 2025-26 బడ్జెట్ అంచనాలు ప్రతిపాదనలు కౌన్సిల్ ఆమోదానికి సమర్పించడమైనది. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యాన శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు తయారు చేసిన బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా పట్టణాభివద్ధికి రూ.170 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. అనంతరం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో పలు అభివద్ధి కార్యక్రమాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

అధిక దిగుబడుల సాధనకు సహకారం

ప్రజాశక్తి-కొవ్వూరు

రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం పలు రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తోందని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరులోని వైఎస్ఆర్ హెచ్‌యు ఉద్యాన పరిశోధన కేంద్రంలో శనివారం నిర్వహించిన కిసాన్ మేళాలో ఎంఎల్ఎ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంఎల్ఎ వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కిసాన్ మేళాను ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ అధిక దిగుబడులు అదనపు ఆదాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం ప్రజల ఆరోగ్యం కాపాడుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ప్రకతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ లాభసాటిగా ఉండేలా దృష్టి సారిస్తోందని తెలిపారు. వ్యవసాయంపై రైతులు మరింత దృష్టి సారించేలా శాస్త్రవేత్తలు అధికారులతో పాటు ప్రతి ఒక్కరూ రైతులకు మద్దతుగా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు పనిముట్లు సబ్సిడీపై అందజేస్తున్నామని తెలిపారు. పరిశోధన కేంద్రం వైస్ చాన్సలర్ డాక్టర్ కె.గోపాల్ మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా కొవ్వూరు అరటి పరిశోధనా కేంద్రం సాధించిన విజయాలను వివరించారు. రైతులకు వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఈ పరిశోధన కేంద్రం జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. తమ కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న అరటి రకాలను వివరించారు. ఈ కిసాన్ మేళాలో వీరితోపాటు ఉద్యానవన పరిశోధనా స్థానం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్ టెన్షన్ బి.గోవిందరాజులు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ పి.లలితా కామేశ్వరి, డి.వెంకటస్వామి, సైంటిస్ట్ ఎ.స్నేహలతారాణి, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, ఎంపిపి కాకర్ల సత్యనారాయణ, జెడ్‌పిటిసి బి.వెంకటలక్ష్మి, నాయకులు సూరపనేని చిన్ని, ఎం.శివరామకష్ణ, ఎస్.రామకృష్ణ, ఎస్.రంజిత్, పి.మురళీకృష్ణ, అక్షయపాత్ర రవీంద్ర, వ్యవసాయ సిబ్బంది జె.వరలక్ష్మి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పరిశోధన కేంద్రంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెంకటేశ్వరరావు

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంకల్ప మెగా జాబ్ మేళాను జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే ఉద్దేశంతో నైపుణ్యాభివద్ధి, జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెగా జాబ్ మేళాలో 36 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయన్నారు. వివిధ ఉద్యోగాల్లో చేరేందుకు ఎస్ఎస్‌సి, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్, ఎం.టెక్, ఫార్మసీ, ఎంబిఎ, ఎంకాం తదితర కోర్సులు పూర్తి చేసిన 19 నుంచి 50 ఏళ్ల లోపు అభ్యర్థులకు జాబ్ మేళా నిర్వహించినట్టు తెలిపారు. ఈ జాబ్ మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత హాజరైనట్టు తెలిపారు. ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి విజిడి మురళి, జిల్లా ఉపాధి కల్పన అధికారి హరిశ్చంద్ర ప్రసాద్, ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపల్ రామచంద్రరావు పాల్గొన్నారు.

రేపటి నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పాలంగి సబ్ స్టేషన్ పరిధిలోని, 11 కెవి కర్రావారి సావరం ఫీడర్‌లో ఆర్‌డిఎస్ఎస్ పనుల నిమిత్తం కె.సావరం విద్యుత్ వినియోగదారులకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.నారాయణ అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం, మంగళవారం, బుధవారం మూడు రోజులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

విద్యతో అసమానతల తొలగింపు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

విద్యతోనే సామాజిక ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని ఎంపిడిఒ వివివిఎస్.రామారావు అన్నారు. ఉండ్రాజవరం, లింగాలదిబ్బ ప్రాంతంలో శనివారం ఆయన పర్యటించారు. 6-14 సంవత్సరాల పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చిన్నారుల తల్లిదండ్రులకు అవగహన కల్పించారు. పిల్లలందరూ బడికి పోవాలి, పనికి కాదంటూ చదువుకోవడం వల్ల తమ తలరాతను మార్చుకోవచ్చని చెప్పారు. ఎంతోమంది మేధావులు పేదరికం అనుభవిస్తున్నప్పటికీ చదువుకుని, గొప్ప స్థాయికి ఎదిగారన్నారు. ఎంఇఒ సిహెచ్.సక్సేనా రాజు మాట్లాడుతూ గ్రామాల్లో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడం, ఆ పిల్లలను బడిలో చేర్పించడం, నూతనంగా బడిలోకి చేరిన పిల్లల సామర్థ్యాలు మదింపు చేయటం, వయసుకు తగిన తరగతిలో చేర్చి, ఆ తరగతి స్థాయి అందుకునేందుకు అవసరమైన అభ్యసనాన్ని కల్పించడం వంటి కార్యక్రమాల ద్వారా ఆ గ్రామాలను బడి బయట పిల్లలు లేని గ్రామంగా ప్రకటిస్తామన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. వాచ్‌ఎం కె.నయోమి, ఉపాధ్యాయులు సునీత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిందితులకు సహకరించవద్దు

ప్రజాశక్తి-తాళ్లపూడి

గంజాయి, సారా వంటి కేసుల విషయంలో పట్టుబడ్డ నిందితులకు ఏ ఒక్క నాయకుడు సహకరించవద్దని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు. తాళ్లపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు అధ్యక్షతన ఎంపిడిఒ రమణ పర్యవేక్షణలో శనివారం జరిగిన తాళ్లపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వం గాలికి వదిలేసిన సబ్సిడీ, సంక్షేమం అమల్లోకి తీసుకువచ్చి అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

ఫారం పాండ్ పనికి శంకుస్థాపన

ప్రజాశక్తి- గోకవరం

రంపయర్రంపాలెంలో దంగేటి వెంకటరత్నం తోటలో ఫారం పాండ్ పనికి కూటమి నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ఎపిఒ అప్పలరాజు మాట్లాడుతూ గోకవరం మండలంలోని 260 ఫారం పాండ్ పనులకు లక్ష్యంగా డ్వామా పీడీ నిర్దేశించారని తెలిపారు.

సమస్యలపై విశ్రాంత ఉద్యోగుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-చాగల్లు

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం శనివారం చాగల్లు అంబేద్కర్ రీడింగ్ భవనంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కోడి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు సమస్యల పరిస్కారం కోరుతూ తీర్మానం చేశారు. పిఆర్‌సి బకాయిలు, డిఎలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా సంఘం భవన నిర్మాణానికి సంఘం సభ్యత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కెఎస్ఎన్.మూర్తి, కోశాధికారి ఆత్కూరి రామారావు, మాజీ అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు, గండి దానియేలు, సుశీలమ్మ, సత్యవాణి పాల్గొన్నారు.

నేడు ఉండ్రాజవరం మండల సమావేశం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహిస్తారని ఎంపిడిఒ వివివిఎస్.రామారావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల మండల అధికారులు, సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

కార్టూ'నిజం'



చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-గోపాలపురం, తాళ్లపూడి

స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్యానల్ అడ్వకేట్ జానపాటి చంద్రశేఖర్, అడ్వకేట్ బొంత దివ్య డింపుల్ ఫోక్సో చట్టాలపై శనివారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ ఎన్.రాజేశ్వరి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. 2012లో వచ్చిన పోక్సో చట్టం 18 ఏళ్ళ లోపు పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుందన్నారు. 12 ఏళ్ల కంటే తక్కువ వయస్సున్న బాలికలపై అత్యాచారనికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్షలు అమలయ్యేలా ఈ చట్టాన్ని రూపొందించారని వివరించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు 100 నెంబర్‌కు కాల్ చేస్తే పోలీసులు వచ్చి రక్షణ కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుహెచ్ఒ ఎం.సుభాషిణి, ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు కె.సంతోష్, పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది స్వర్ణలత పాల్గొన్నారు.

తాళ్లపూడి బాలికల సంరక్షణ కోసం అమలవుతున్న పోక్సో చట్టంపై సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి జివిఎల్ సరస్వతి అన్నారు. జిల్లా న్యాయాధికార సంస్థల ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీస్ కమిటీ కొవ్వూరు ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై తాళ్లపూడి సచివాలయం వద్ద శనివారం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సరస్వతి మాట్లాడుతూ బాలికలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తూ అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించేలా ఈ ఫోక్సో చట్టం 2012 నుండి అమలవుతోందన్నారు. ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండడంతో పాటు బాలికలను సంరక్షించే భావన కలిగి ఉండాలని సూచించారు.

గోపాలపురంలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న చంద్రశేఖర్

ఖరీఫ్ పంట కార్యాచరణపై అవగాహన

ప్రజాశక్తి-గోకవరం

మండలంలో ఖరీఫ్ కార్యచరణ ప్రణాళికలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కోరుకొండ డివిజన్ పరిధిలో గోకవరం రామకృష్ణ గార్డెన్ తోటలో ఎడిఎ మల్లికార్జున రావు అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయ శాఖ, సెర్ప్ డిపార్ట్మెంట్, వ్యవసాయ శాఖల సమన్వయంతో కలిసి కన్వర్జేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఎడిఎ మల్లికార్జునరావు మాట్లాడుతూ గోకవరం మండలంలో ప్రకతి వ్యవసాయం చేసే రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, వారికి వ్యవసాయంపై పలు సూచనలు చేశామని తెలిపారు. ఎపిసిఎన్ఎఫ్ జిల్లా అధికారి తాతారావు మాట్లాడారు.

శ్రీమహాలక్ష్మి అమ్మవారి జాతరకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపులంకలో మహాలక్ష్మీ అమ్మవారి జాతర ఉత్సవాలకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 25న అమ్మవారి గరగలు ఎత్తడంతో ఉత్సవాలు మొదలవుతాయని, 29వ తేదీ శనివారం రాత్రి అమ్మవారి జాతర, 30వ తేదీ ఆదివారం తీర్థం జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. జాతరలో భారీ బాణాసంచాతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ ఉత్సవాలకు కడియపులంక గ్రామంతో పాటు మండలంలో వివిధ గ్రామాల నుంచి యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటారు.

నన్నయ బాలుర హాస్టల్స్‌లో విసి తనిఖీ

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని మెన్ హాస్టల్‌ను విసి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారి ఎస్.రాహుల్‌తో కలిసి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విసి కార్యాలయంలో విశ్వవిద్యాలయానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. అనంతరం బాయ్స్ హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించి వంట గది, విద్యార్థుల భోజనాల మెస్ హాల్‌ను పరిశీలించారు. హాస్టల్ నిర్వహణ ఆహారంలో నాణ్యతపై విద్యార్థులను అడిగారు. హాస్టల్ మెస్ నాణ్యతపై సూచనలు కేంద్ర కారాగారం పర్యవేక్షణ అధికారి రాహుల్ తెలిపారు. వీరి వెంట హాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య ఎస్.కె.శ్రీరమేష్ ఉన్నారు.

గృహ నిర్మాణానికి జనసేన సాయం

ప్రజాశక్తి-నల్లజర్ల

అయ్యవరంలో మారు బోయిన వెంకటేశ్వరరావు కుటుంబం నివసిస్తున్న గృహం శిథిలమై కూలిపోవడంతో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు గుడిసె శివకృష్ణ శనివారం రూ.12 వేల ఆర్థిక సాయం అందించారు. జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు కవులూరు సత్తిబాబు, ఉపాధ్యక్షుడు పెనుమాక కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి కఠారి సాయితేజ, నియోజకవర్గ ఐటి కో ఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య, వరుణ్, మండల కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, చెల్లు సత్యనారాయణ, కడారి కొండబాబు, రాసమళ్ల నాగరాజు, దొండపాటి శ్రీను, ఉన్నమట్ల సాయి, జవ్వాది భార్గవ్, పల్లపు రాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఇసుక ట్రాక్టర్ల సీజ్

ప్రజాశక్తి - రాజోలు

సోంపల్లి ఇసుకర్యాంపుపై శనివారం మైనింగ్ అధికారులు దాడిచేసి ఇసుక రవాణా చేస్తున్న 13 ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇసుక ర్యాంపు కు ఇటువంటి అనుమతలు లేని కారణంగా గనులు భూగర్భ శాఖ అధికారి వంశీధర్ రెడ్డి ఆదేశాల మేరకు దాడులు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు మైనింగ్ శాఖ ఆర్ఐ సుజాత తెలిపారు.

పోక్సో కేసులో యువకుడు అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

ఒక బాలిక అదృశ్యం కేసులో ఒక వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ శనివారం తెలిపారు. అదృశ్యమైన బాలికను గాలించి గుర్తించామని, ఈ కేసులో మండలంలోని గుడ్డిగూడెంకు చెందిన నిందితుడు పెదపాటి రాజేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడుని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

ఇసుక నిల్వలపై విజిలెన్స్ ఆరా

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని గంగోలులో ఇసుక నిల్వలప తనిఖీలు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. శనివారం గంగోలు గ్రామ పంచాయతీలో ఎనిమిది లారీల ఇసుక ఉన్నట్లు గుర్తించిన అధికారులు వాటిలో ఆరు లారీలకు సంబంధించిన బిల్లులో ఉండగా మరో రెండు లారీలు సంబంధించిన బిల్లు లేకపోవడంతో సాయంత్రం లోపు బిల్లులు అందజేయాలని, అప్పటివరకు ఇసుకను పర్యవేక్షించాలని విఆర్ఒను ఆదేశించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

ఆందోళనకు దిగిన స్థానికులు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామంలో జాతీయ రహదారి మరమ్మతుల పనుల్లో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ దోనాదుల కృష్ణారెడ్డి(52) లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హైవే సిబ్బంది నిర్లక్ష్యంతోనే అతను మృతి చెందాడంటూ స్థానికులు రహదారిపై ఆందోళనకు దిగారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి.. నేషనల్ హైవే మరమ్మతుల పనుల్లో హైవే అథారిటీ మెయింటినెన్స వ్యాన్‌పై గండేపల్లికి చెందిన డ్రైవర్ కృష్ణారెడ్డి విధులు నిర్వర్తిసున్నాడు. శనివారం ఉదయం జాతీయ రహదారిపై వ్యాను నిలుపుదల చేసి, వెనుక ఉన్న హెచ్చరిక స్తంభాలను నిలబెట్టే క్రమంలో వైజాగ్ వైపు నుంచి వస్తున్న లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ స్థానికులు ఆందోళన చేపట్టారు. దీంతో నేషనల్ హైవే అధికారుల హామీతో ఆందోళనను విరమించారు. మృతదేహాన్ని పెద్దాపురం ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

ప్రజాశక్తి - కాజులూరు

విద్యుత్ షాక్‌కు ఒక మహిళ మృతి చెందారు. స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం.. కరప మండలంలోని వేలంగికి చెందిన పెంకే వీరమణి కాజులూరు మండలం ఆర్యవటం బొక్క వారి పేటలో తన కుమార్తె వద్దకు వచ్చింది. ఇంటి నిర్మాణం పనిలో వీరమణికి విద్యుత్తు వైర్లు తగలడంతో కిందపడిపోయింది. ఆమె రక్షించే క్రమంలో కుమార్తె సత్యవతి ఆమెను పట్టుకుంది. ఈ క్రమంలో ఇద్దరు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. వెంటనే ఇద్దరిని ఆసుపత్రికి తరలించే క్రమంలో సత్యవతి మార్గమధ్యలో మృతి చెందిందవి. వీరమణి స్వల్ప గాయాలతో బయటపడింది. దీనిపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని గొల్లపాలెం పోలీసులు తెలిపారు

ఘనంగా నవీన్ వివాహ వేడుకలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని జెడ్ రాగంపేటలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతుల 25వ పెళ్లి రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు వారితో దండలు మార్పించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు, ఎంఎల్‌సిలు పేరాబత్తుల రాజశేఖర్, అనంత ఉదయ భాస్కర్, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎంపి గిరిజాల వెంకట స్వామి నాయుడు, మాజీ ఎంఎల్ఎలు వరుపుల సుబ్బారావు, ఎస్‌విఎస్ఎస్.వర్మ, పర్వత బాపనమ్మ, గుడా మాజీ ఛైర్మన్ గన్ని కృష్ణ, ప్రభుత్వ సలహాదారు శ్రీరామ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా సామర్లకోట భగత్ సింగ్ విజ్ఞాన కేంద్ర ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాలం హరిబాబు, చల్లా మహేష్ తెలిపారు. శనివారం వారు వారు విలేకరులతో మాట్లాడుతూ సామర్లకోట మెహర్ కాంప్లెక్స్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. రక్తదాన కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాత్రి 7 గంటలకు మెహర్ కాంప్లెక్స్ సెంటర్‌లో కాగడాల ప్రదర్శన ఉంటుందన్నారు.

మరిడమ్మను దర్శించుకున్న జడ్జీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారిని శనివారం కాకినాడ 6వ జిల్లా జడ్జి నికిత ఆర్వోరా, పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి దీపదైవకృప దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఆసాధులు, వేద పండితులు వేద ఆశీర్వచనాలతో, ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వేలంలో రూ.7.33 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం పంచాయతీ పరిధిలో మార్కెట్, టూరిస్ట్ బస్సులకు సంబంధించి నిర్వహించిన ఆశీల వేలంలో రూ.7.33 లక్షల ఆదాయం పంచాయతీకి సమకూరిందని కార్యదర్శి చక్రవర్తి తెలిపారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎస్.కుమార్‌రాజా సమక్షంలో ఆశీలకు సంబంధించి బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో పాటదారులు మధ్య పోటీతో గతంలో వేలంకంటే ఈ ఏడాది వేలం ఆదాయం పెరిగిందని తెలిపారు.

ఎండలతో జనం అవస్థలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు తారెత్తిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా సరాసరి 38 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాల్పులు నానాటికి అధికమవటంతో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. భానుని ధాటికి ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత అధికమవుతోంది. దీంతో మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకూ జిల్లాలో అనేక ప్రధాన కూడళ్ళ నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛంధ సంస్థలు, నగరపాలికలు ఏర్పాటు చేసిన చలివేంద్రాలతో ఊరట లభిస్తోంది. ప్రయాణీకులు దాహార్తిని తీర్చుకునేందుకు దోహద పడుతున్నాయి. మరో వైపు విద్యుత్ కోతలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. విద్యుత్ వినియోగం జిల్లాలో 21 మిలియన్ యూనిట్లకు చేరటంతో అప్రకటిత విద్యుత్ కోతలు అనివార్యంగా మారాయి. విద్యుత్ అంతరాయంతో ప్రజలు సతమతమవుతున్నారు.

కాల్వల ఆధునీకరణకు గ్రహణం

రబీ సాగును నీటి ఎద్దడి వెంటాడుతూనే ఉంది.గోదావరిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ కాల్వల ఆధునీకరణ నోచుకోకపోవటంతో సజావుగా నీరు పారే అవకాశం లేకపోయింది. దీంతో శివారు భూములకు నీరు చేరటం లేదు. కాల్వల ఆధునీకరణకు గత ప్రభుత్వ హయాంలో అంచనాలు రూపొందించినప్పటికీ ఆచరణలో పనులు ప్రారంభం కాలేదు. తాజాగా అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వం సైతం తాజాగా సర్వే చేపట్టి మమ అనిపించింది. సర్వేకు అనుమతి లభించినా ఆధునీకరణకు మరింత కాల వ్యవధి తప్పదనే సంకేతాలు విన్పిస్తున్నాయి. అదేవిధంగా ప్రతి ఏటా వేసవి పనులు నిర్వహించి కాల్వలలో తూటు కాట తొలగింపు, గోదావరిలో డ్రెడ్జింగ్ పనులకు సైతం ఇప్పటికీ గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వమైనా పంట కాల్వల పూడిక తీత పనులు చేస్తారా.? లేదా అనే సందేహం వెంటాడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా త్వరితగతిన చర్యలు చేపట్టడంతో పాటు ఈ వేసవిలో కాల్వల ఆధునీకరణ చేపట్టాలని రైతాంగం కోరుతోంది.

డయేరియా కలవరం

గోపాలపురంలో డయేరియా విజృంభించటంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. తాగునీటి సరఫరాపై అధికారుల నిర్లక్ష్యం తాజా ఘటనతో మరోసారి తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి పర్యటించడంతో సానుకూల పరిస్థితులు నెలకొన్నాయి. ఎట్టకేలకు పరిస్తితిని అదుపుకోకి తీసుకొచ్చారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. మరోవైపు వాతావరణ పరిస్థితులు మారటంతో అనారోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగటంతో ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రులలో ఓపీల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బ్లడ్ టెస్టులు మొదలుకుని వివిధ రకాల పరీక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రులలో లభించడం లేదు. దీంతో రోగుల జేబులకు చిల్లు పడుతోందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

బలభద్రపురంలో ఆరోగ్య సర్వేకు సమాయత్తం

బలభద్రపురంలో కేన్సర్ లక్షణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికార యంత్రంగం సర్వే చేపట్టేందుకు సమాయత్తమైంది. స్థానికంగా ఏర్పాటు చేసిన ఓ భారీ పరిశ్రమ కారణంగా ప్రజలు అనారోగ్య భారిన పడుతున్నారంటూ గత కొన్ని రోజులుగా ప్రజలు ఆందోళన చేస్తున్న విషయం విధితమే. తాజాగా జరుగుతున్న అసెంబ్లీలో సైతం ఎంఎల్ఏ నల్లమిల్ల రామకృష్ణారెడ్డి ప్రస్తావించడంతో ఎట్టకేలకు చలనం వచ్చింది. ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులతో పాటు 98 మంది వైద్య సిబ్బంది ఈ సర్వేలో పాల్గొని ఇంటింటికీ పర్యటిస్తామంటూ ప్రకటించటంతో కొంత ఊరట లభించనుంది.

హంతకుడిని శిక్షించాలంటూ ట్రాన్స్జెండర్ల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ, ఏలేశ్వరం

ఏలేశ్వరంలో ధర్నా చేస్తున్న హిజ్రాలు

అనకాపల్లిలో హిజ్రా దీపును హత్య చేసిన హంతకుడిని శిక్షించాలవంటూ ట్రాన్స్ జెండర్లు బాలాజీ చెరువు సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. కొవ్వొత్తులు వెలిగించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ లీడర్ పండు మాట్లాడుతూ అనకాపల్లిలో హిజ్రా దీపుని కాకినాడ రూరల్ నడకుదురు గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ దారుణంగా చంపారన్నారు.అతనిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం బన్నీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం భానుగుడి సెంటర్ నుంచి బాలాజీ చెరువు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిజ్రాలు నాయకమ్మ, పండు నాయక్, సర్ప కన్యానాయక్, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు. ఏళేశ్వరం పట్టణంలో అనకాపల్లిలో ట్రాన్స్‌జెండర్ హత్యకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. బాలాజీ చౌక్ సెంటర్లో ధర్నా చేపట్టారు. హత్య చేసిన నిందితుడ్ని ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో నిషా, గీత, సౌమ్య, రక్షిత, రాధిక పాల్గొన్నారు.

సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - కాజులూరు

గ్రామాల్లో ఉన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు గళమెత్తారు. శనివారం ఎంపిపి మాత భారతి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిటి కొప్పన లక్ష్మి, సర్పంచులు భూపతిరాజు సూర్యనారాయణరాజు, కోమలి వెంకటరమణ, పెట్ట వీరనాయుడు, గుంటూరు అప్పారావు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, శివారు ప్రాంతాల్లోని పంటలకు సాగు నీరు అందడం లేదన్నారు. పంచాయతీ పరిధిలో నిర్వహించిన పనులకు సంబంధించి బిల్లులు విడుదల కావడం లేదని అన్నారు. తక్షణం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంపిడి రాంబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తహశీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సచివాలయాల్లో నమోదు చేయించాలని, ఆయా సమస్యల పరిష్కారం కాకపోతే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గిన్నిస్ బుక్ రికార్డ్స్‌లో మహిళా సంఘాలు

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

మహిళా సంఘాలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులు లక్ష్యానికి మించి విక్రయాలు చేయడంతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించాయి. శనివారం కాకినాడ మెప్మా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మెప్మా పీడీ ప్రియంవద, ఎఒ శైలజ చేతుల మీదుగా పెద్దాపురం మెప్మా సిఎంఎం భ్రమరాంబకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ అవార్డు స్ఫూర్తితో మెప్మా ద్వారా మహిళలను ప్రోత్సహిస్తామని భ్రమరాంబ అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఒలు శ్రీదేవి, నర్గీస్ పాల్గొన్నారు. అలాగే సామర్లకోట మెప్మా సిఎంఎం ఎండి సయ్యద్ కాకినాడలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న మెప్మా టీముకు పలువురు అభినందనలు తెలిపారు.

ఘనంగా ఎంపీ పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎంపి గంటి హరీష్ మాధుర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి కట్టా త్రిమూర్తులు ఆధ్వర్యంలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు పెసింగి ఈశ్వరరావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి లక్ష్మణరావు, డిసి ఛైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, మాజీ జడ్‌పిటిసి పొన్నమండ రామలక్ష్మి, జక్కల ప్రసాద్‌బాబు, మోర్తా భైరవమూర్తి, కొప్పిశెట్టి బాబి,దడాల బుజ్జిబాబు, నిమ్మకాయల మూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం

ప్రజాశక్తి - కిర్లంపూడి

వైసిపికి కార్యకర్తలే బలమని వైసిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శనివారం ప్రత్తిపాడు మండలానికి చెందిన పలువురు ఎంపిటిసి సభ్యులతో కిర్లంపూడిలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసిపికి చెందిన ప్రజాప్రతినిధులను తమవైపు తిప్పుకునేందుకు అనేక కుట్రలు చేస్తుందని, ఆ కుట్రలకు ఇక్కడ తావులేదని వైసిపికి చెందిన ఎంపిటిసిలు నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి బెహరా రాజరాజేశ్వరి, ఎంపిపి గోళ్ల క్రాంతి సుధాకర్, వైస్ ఎంపిపి బంకు శ్రీను, మండల కన్వీనర్ రామిశెట్టి నాని, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్సు సెంటర్లో స్థానిక లూథరన్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రానికి చెందిన అనేక అంశాలపై ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్దా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

ఈ- శ్రమ కార్డులు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులందరూ ఈ - శ్రమ కార్డులు నమోదు చేసుకోవాలని మెప్మా సిటీ మేనేజర్ సయ్యద్ హుస్సేన్ తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆదాయం తక్కువ ఉన్న వారందరూ ఈ శ్రమ కార్డులను నమోదు చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని, ప్రతి ఒక్కరు దీనిని వినియోగించుకోవాలని కోరారు. నెలకి రూ.15 వేలు లోపు ఆదాయం ఉన్న వారు, ఇపిఎఫ్ లేని వారు, కాంట్రాక్టు కార్మికులు ఈ శ్రమ కార్డులు నమోదుకు అర్హులని తెలిపారు. 16 - 59 సంవత్సరాలు లోపు వారు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

స్ఫూర్తిదాయకమైన సేవలందించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మాట్లాడుతున్న విజయ్‌కుమార్‌రాజు

లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు స్ఫూర్తిదాయకమైన సేవలు అందించాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వి.విజయ్‌కుమార్‌రాజు అన్నారు. శనివారం లాస్య నందన 7వ జిల్లా యాన్యువల్ కన్వెన్షన్ జిల్లా గవర్నర్ ఇవివి.ఈశ్వర్‌కుమార్ అధ్యక్షతన సుంకరపాలెంలోని ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ ఈశ్వర్‌కుమార్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను వివరించారు. నిర్విరామంగా మంచి కార్యక్రమాలు చేస్తున్న జిల్లా లయన్స్ క్లబ్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్టిపుల్ కోఆర్డినేటర్ శాంతి, పి.శభాష్‌బాబు, మేకా సురేష్ బాబు, వజ్రపు కోటేశ్వరరావు, చిట్నీడి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, బాదం బాలకృష్ణ, డి.రమేష్‌రాజు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ముద్రగడ

ప్రజాశక్తి - కిర్లంపూడి

స్థానిక మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమాజంలో కుల మతాలకు అతీతంగా అందరం స్నేహపూర్వకంగా మెలగడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ముస్లిం పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు కరీం భాషా, ఇమాన్, గణేశుల రాంబాబు, పెంటకోట నాగబాబు, కాలిషా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సారా వల్ల అనేక ఆరోగ్య సమస్యలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

నాటు సారా వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని ఎక్సైజ్ సిఐ కృష్ణ అన్నారు. శనివారం మండలంలోని కొడవలి గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. నాటు సారా అక్రమ మద్యం, గంజాయి తదితర మాదకద్రవ్యాల నేరాలపై సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినయ్‌కుమార్, సర్పంచ్ బుర్ర నాగరామచంద్ర, సెక్రటరీ కుంపట్ల లక్ష్మణ్‌రాజు పాల్గొన్నారు.

PASSPORT MISSING

I, Gonnabathula Bhagya Lakshmi, W/o Nanda Kishore, Resident of D.No.12-5-21, Raipet, Nidadavole Town, Nidadavole Mandal, E.G.Dist., AP. I have Lost my Son Joshik Ram's Passport No: U0068195 on Date 10.03.2025. Misplaced while Travelling From My mother's home town Tadepalligudem to my home at Nidadavole. If anyone found please Contact : 99596 21269.

PASSPORT MISSING

I, Gonnabathula Bhagya Lakshmi, W/o Nanda Kishore, Resident of D.No.12-5-21, Raipet, Nidadavole Town, Nidadavole Mandal, E.G.Dist., AP. I have Lost my Daughter Srikari Manvi's Passport No: S3805171 on Date 10.03.2025. Misplaced while Travelling From My mother's home town Tadepalligudem to my home at Nidadavole. If anyone found please Contact : 99596 21269.

యానాం వార్తలు

డంపింగ్ యార్డ్ వద్దంటూ ఆందోళన

ప్రజాశక్తి - యానాం

ధర్నా చేస్తున్న గ్రామస్తులు

స్థానిక మెట్టకూరు వార్డులోని గోపాల్‌నగర్ సమీపంలో డంపింగ్ యార్డ్ వద్దంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. శనివారం గోపాల్‌నగర్ సమీపంలో చెత్తను వేశారు. ఇది గమనించిన గ్రామస్తులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని ఆందోళనకు దిగారు. గ్రామస్తుల అభిప్రాయాలు సేకరించకుండా అధికారులు మొండిగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే తమ ప్రాంతంలో డంపింగ్ యార్డు నెలకొల్పవద్దని అధికారులు చెప్పినా లెక్కచేయకుండా చెత్తను వేయడం దారుణమన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ వద్దని చెప్పినా అధికారులు పెడచెవిన పెట్టడం దారుణమన్నారు. గ్రామంలో చెత్త వేస్తే ఎన్‌జిటిని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఆందోళనకారులతో సిఐ షణ్ముగం చర్చలు నిర్వహించారు. చెత్త వేయడానికి ఒకరోజు అనుమతించాలని కోరారు. ఒకరోజుకు మాత్రమే అనుమతిస్తూ గ్రామస్తులు ఆందోళనను విరమించారు.

వేతనాల పెంపుపై హర్షం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న 947 మంది మిల్క్ బాయిలర్స్ అందరికి రూ.10 వేలు నుంచి రూ.18 వేలకు జీతాలు పెంపుదలపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గవర్నర్ కైలాస్‌నాథన్, ముఖ్యమంత్రి రంగస్వామి, విద్యాశాఖ మంత్రి నమ్మశివాయం, ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యూనియన్ నాయకులు మారన్, విద్యాశాఖ అధికారులకు యానాం మిల్క్ బాయిలర్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

ముస్లింలకు ఎంఎల్ఎ విఫ్తార్ విందు

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గ పరిధిలో ముస్లింలకు శనివారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. స్థానిక జామియా మసీదు, మసీదే కూబా మసీదుల్లో ఉపవాస దీక్ష ప్రార్థనల అనంతరం బిస్మిల్లా యూత్ నిర్వహణలో జరిగిన ఇఫ్తార్ విందుకు పలువురు ముస్లింలు హాజరయ్యారు. ముస్లింల అభివృద్ధికి వారి సంక్షేమానికి తాను కట్టుబడి ఉన్నానని, ఇప్పటికే ఎంఎల్ఎ నిధుల నుంచి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు పుదుచ్చేరి నుంచి ఎమ్మెల్యే అశోక్ పంపిన సందేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిస్మిల్లా యూత్ సభ్యులు కరీమ్, కాసిం, ఉమర్, ముస్లిం పెద్దలు తాజుద్దీన్ భాష, ఎస్ కె ఎమ్ జిలానీ, ఎండి అన్సారీ, ఫిరోజ్ మహమ్మద్ , మొహమ్మద్ సులేమాన్ సుభహానీ, కరీమ్, జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీ పరారీ...అరెస్టు

ప్రజాశక్తి - యానాం

యానాం సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరారైన కొద్ది గంటల్లోనే పోలీసులు అరెస్టు చేశారు. శనివారం యానాంలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. స్థానిక గొల్లల వీధిలో నివశిస్తున్న 70 ఏళ్ల వద్ధురాలు బలభద్రుని అనంతలక్ష్మి తమ నివాసంలో ఒంటరిగా ఉంది. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ఆమె ఇంటికి ఇళ్లు అద్దెకు కావాలంటూ ఒక వ్యక్తి ఇంటిలోనికి వెళ్ళాడు. ఆమెతో మాట్లాడుతూనే ఆమె చేతికున్న గాజులను లాక్కోన్నాడు. మెడలో గొలుసు లాగుతుండగా ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. అతడు వచ్చిన మోటారు సైకిల్ వదిలి పారిపోగా...పోలీసులు ఘటనా స్థలాన్ని, మోటారు సైకిలు ను పరిశీలించి దర్యాప్తు చేసి కనకాల పేట గ్రామానికి చెందిన కనకాల వెంకటేశ్వర్లుగా గుర్తించి నిందితుడను పట్టుకున్నారు. అయితే శనివారం యానాం సబ్ కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారు. అనంతరం సబ్ జైలుకు తరలించారు. అయితే అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పెయింట్లు పని కోసం గోడకి వేసిన నిచ్చేన ఎక్కి గోడ దూకి పారిపోయాడు. కొద్ది గంటల్లోనే పోలీసులు కాకినాడలో అరెస్టు చేశారు.

పోషకాహారంపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సిడిపిఒ దుర్గాదేవి తెలిపారు. మండలంలోని వన్నెపూడి జడ్‌పి హైస్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారంపైన, వికలాంగుల చట్టాలపై, 0 నుంచి 3 సంవత్సరాల పిల్లల పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఎటువంటి స్థూల, సూక్ష్మ ఆహారపదార్థాలు తీసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నాగమణి, మణి, మనసాదేవి, దేవకుమరి పాల్గొన్నారు.

పశువుల షెడ్డును ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం రాయభూపాలపట్నంలో మినీ గోకుల్ పశువుల షెడ్డును ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప శనివారం ప్రారంభించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రామానికి చెందిన ఉప్పలపాటి వీరవెంకటజయకృష్ణనరేష్ కుమార్తె తేజస్విని వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1,55,356 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ఎంపిడిఒ డి.శ్రీ లలిత, టిడిపి నాయకులు మన్యం ప్రసన్నకుమార్, కల్తూరు శ్రీను, పెనుమర్తి దొరబాబు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, పటవల శివారు, కొత్తూరు గ్రామ కాపురస్తులు దోనం ఆది సత్యనారాయణ గారి కుమారుడు దోనం విద్యాసాగర్ గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క పాస్‌పోర్టు నెంబరు S.3805402 ది. 24-07-2018వ తేదీన విశాఖపట్నం వారు జారీ చేసిన పాస్‌పోర్టు నేను ది. 10-02-2025వ తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి తాళ్ళరేవు జిరాక్స్ షాపునకు జిరాక్స్ తీసుకొనుటకు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఈ పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

దోనం విద్యాసాగర్
S/o. ఆది సత్యనారాయణ, డోర్ నెం. 2-166
పటవల శివారు, కొత్తూరు, తాళ్ళరేవు మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9493389169

వ్యాపార సంస్థల స్థాపనపై దృష్టి

ప్రజాశక్తి - కాకినాడ

విద్యలో ఉన్నతంగా రాణిస్తూనే వ్యాపార సంస్థల స్థాపనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఎల్ఎ పంతం నానాజీ అన్నారు. శనివారం స్థానిక ఐడియల్ డిగ్రీ కళాశాలలో జరిగిన గ్రోత్ ఇంజిన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రతి కార్పొరేషన్ అవసరాలకు తగినట్టుగా అర్హత కలిగిన వారిని ఛైర్మన్‌లుగా నియమిస్తుందన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిహెచ్.గణపతి, పిఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్‌సిసి. అధికారి డాక్టర్ జె. పాండు రంగారావు, రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకష్ణ చిత్తజల్లు, కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ డాక్టర్ పి.చిరంజీవినికుమారి, గవర్నింగ్ బాడి కార్యదర్శి పిఎస్‌కిరణ్ పాల్గొన్నారు.

విజేతను అభినందస్తున్న నిర్వాహకులు

విజయవంతంగా ముగిసిన ఇంజనీర్స్ మీట్

ప్రజాశక్తి - గండేపల్లి

అల్ట్రాటెక్ సిమెంట్ సహకారంతో ఆదిత్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంజనీర్స్ మీట్‌ను విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కాకినాడ, రాజమహేంద్రవరంకు చెందిన 100 మంది ఇంజనీర్లు పాల్గొన్నారు. సిటీ అండ్ హెచ్‌ఎం టెస్టింగ్ లాబొరేటరీ యొక్క సామర్థ్యాలు, సేవలను హైలైట్ చేయడం, బలమైన పరిశ్రమ-విద్యాసంస్థల సహకారాన్ని పెంపొందించడం ఈ సమావేశం యొక్క ప్రాథమిక లక్ష్యంగా ఈ మీట్‌ను నిర్వహించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రయోగశాల అధిపతి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని సిటి అండ్ హెచ్‌ఎం టెస్టింగ్ లాబొరేటరీ టెక్నికల్ మేనేజర్ రామ్‌సాగర్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ ఆకృతి కన్సల్టెంట్స్ చీఫ్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ కెవి.నరసింహారావు, నిర్మాణ సామగ్రి, టెస్టింగ్ టెక్నాలజీలలో పురోగతిపై తమ నైపుణ్యాన్ని చాటారు.

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : పిఠాపురం
I.P. No. 10/2024

Between:
నామాబుల్లిరావు, S/o. అచ్చారావు, D.No.1-119, P. Donthamuru ...పిటీషనరు
and
పల్లా రాంబాబు మరియు 89 మంది ...రెస్పాండెంట్లు

1) Kassi Lavanya, W/o. Not Known,House wife, P. Donthamuru, Pithapuram Mandal, Kakinada Dist. R-45.
2) Yenuganti Kondala Rao, S/o. Anjaneyulu, Veldurthi, Pithapuram Mandal, Kakinada Dist. R-49.
3) Surneedi Babjee, S/o. Bhaskara Rao, Veldurthi, Pithapuram Mandal, Kakinada Dist. R-67.
4) K.S.N. Murthy, S/o. Not Known, Pithapuram, Pithapuram Mandal, R-77.
5) Malisetti Gopala Krishna, S/o.Not Known, Pithapuram,Pithapuram Mandal,R-78.
6) B. Srinivas, S/o. Not Known,Pithapuram, Pithapuram Mandal, R-79.
7) Kasi Lavanya, W/o. Not Known, Agraharam, Pithapuram. R-80.
8) Gara Apparao, S/o. Not Known, Rajaka veedi, Pithapuram, Pithapuram Mandal,R-81.
9) Bolli Nageswara rao, S/o. Not Known, Near Vishnu Hospital, Pithapuram, Pithapuram Mandal, R-82.
10) Palikila Durga, W/o. Not Known, Drivers Colony,Pithapuram, Pithapuram Mandal, R-83.
11) Kesineedi Suresh, S/o. Naga Bhusham Rao, Dharmavaram, Pithapuram Mandal, R-87.
12) Pilla Srinu, S/o. Not Known, Kakinada Village, Pithapuram Mandal, R-89.

పై నంబరు దావాలో మీరు రెస్పాండెంట్లు అయి ఉన్నారు. పిటీషనరు శ్రీ నామా బుల్లిరావు పై నంబరు వ్యాజ్యము Debtor I.P. గా దాఖలు చేసి తనని ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చెయ్యమని శ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో I.P. 10/2024 గా దాఖలు చేసియున్నారు. సదరు వ్యాజ్యములో రెస్పాండెంట్లు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక పోవుట వలన, కోర్టు వారి అనుమతిని పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా సదరు దావా మీ హాజరు నిమిత్తం ది. 28-3-25 వ తేదీన కు వాయిదా అయి ఉన్నది. కావున పైన పేర్కొన్న మీ అందరూ **ది. 28-3-2025 వ తేదీన ఉదయం 10.30 గంటలకు** శ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో వ్యక్తిగతముగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి ఆక్షేపణలుంటే తెలియచేయవలెను. లేని యెడల పై వ్యాజ్యము మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

పడాల రవి, అడ్వకేట్
పిఠాపురం ది.21-03-2025 డో.నెం. 1-5-10, ఎమ్.ఆర్. పేట, పిఠాపురం, సెల్: 9848011614

గ్రామపంచాయతి కార్యాలయం, రేపూరు
కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా

ఆర్.ఒ.సి. నెం. 01/2025 **టెండరు ప్రకటన** తేది.22-03-2025

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, రేపూరు గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది. 31-03-2026వ తేదీ వరకు అనగా 1 సంవత్సర కాలము వరకు పనిచేయుటకు టెండర్లు స్వీకరించబడును. ది. 26-03-2025వ తేదీ ఉదయం 11.00 గం॥ల నుండి టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం॥ 4.00 లోపు తెరువబడును. కావున ఈక్రింది పోస్టులకు టెండర్లు దాఖలు పరచుకోవలసిందిగా కోరడమైనది. షరతులు మరియు నియమ నిబంధనలు రేపూరు గ్రామపంచాయతీ కార్యాలయము నందు కార్యాలయపు పని వేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పని పేరు	వ్యక్తుల సంఖ్య	పని కాలము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణ పోస్టులు	4	2025-2026	రూ. 50/-
2	ట్రాక్టరు డ్రైవరు	1	2025-2026	రూ. 50/-
3	పంపు ఆపరేటరు	1	2025-2026	రూ. 50/-
4	ఎలక్ట్రీషియన్	1	2025-2026	రూ. 50/-
5	పి.వి. సామాన్లు	1	2025-2026	రూ. 50/-
6	ఎలక్ట్రికల్ గూడ్సు	-	2025-2026	రూ. 50/-
7	స్టేషనరీ	-	2025-2026	రూ. 50/-

సం/- **నక్క వీరన్న,** సర్పంచ్
రేపూరు గ్రామపంచాయతి, కాకినాడ రూరల్ మండలం

కోడూరు విజయ ఝాన్సీ, పంచాయతి కార్యదర్శి
రేపూరు గ్రామపంచాయతి, కాకినాడ రూరల్ మండలం

గ్రామపంచాయతి కార్యాలయం, గుడ్డిగూడెం

ఆర్.ఒ.సి. నెం. 15/2024 **షార్టు టెండరు నోటీసు** తేది:22-03-2025

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, గుడ్డిగూడెం గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్ట్ పద్ధతిపై ది. 01-4-2025వ తేదీ నుండి 31-3-2026వ తేదీ వరకు వస్తు సేవలు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా ఈ క్రింది షెడ్యూలు నందు చూపిన ధరావతు చెల్లించి సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవచ్చును. ది. 26-03-2025 ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం గం॥ 01.00 వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 03.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో పంచాయతి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన సిబ్బందిచే సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు మరియు టెండర్ షెడ్యూల్ కొరకు ఆఫీసు పనిచేయు సమయంలో అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	సరఫరా చేయవలసిన సేవలు / వస్తువులు	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	పి.డబ్ల్యు.ఎస్. స్కీం మోటార్ ఆపరేటర్లు-2	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	ఉచితం
2.	పారిశుద్ధ్య కార్మికులు (స్వీపర్లు)-3	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	ఉచితం
3.	గ్రీన్ అంబాసిడర్లు - 3	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	ఉచితం
4.	గ్రీన్ గార్డు - 1	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	ఉచితం
5.	పంచాయతి పారిశుద్ధ్య చెత్త తరలింపు వాహనాలు/	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
	ట్రాక్టర్లు ప్రతీ మంగళవారం, గురు, శనివారాలలో మాత్రమే)		
6.	పంచాయతీకి అవసరమైన ప్రజారోగ్య మందుల సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
7.	ప్రజారోగ్య పనిముట్లు సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
8.	వీధి విద్యుత్ దీపాలు మరియు విడిభాగాలు సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
9.	రక్షిత మంచినీటి సరఫరా విడిభాగాల సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
11.	నీటి సరఫరా క్రొత్త మోటారు పంపుసెట్టు సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-

సం/- **బి.రత్నం,** పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, గుడ్డిగూడెం, గోపాలపురం మండలం